జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్



PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్, విజయవాడ ॥ సంపుటి:1 ॥ సంచిక: 114 ॥ శనివారం ॥ 19-9-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-


19 సెప్టెంబర్ 2026 - శనివారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు భాద్రపద మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:08 సూర్యాస్తమయం - సా. 6:11 తిథి అష్టమి మ. 3:26 వరకు తరువాత నవమి సంస్కృత వారం స్థిర వాసరః నక్షత్రం మూల రా. 1:34ం వరకు తరువాత పూర్వాషాఢ యోగం ఆయుష్మాన్ మ. 2:27 వరకు కరణం బవ మ. 3:26 వరకు భాలవ తె. 4:40ం వరకు వర్జ్యం ఉ. 7:43 నుండి ఉ. 9:31 వరకు దుర్ముహూర్తం ఉ. 7:44 నుండి ఉ. 8:33 వరకు రాహుకాలం ఉ. 9:09 నుండి ఉ. 10:39 వరకు యమగండం మ. 1:40 నుండి మ. 3:10 వరకు గుళికాకాలం ఉ. 6:08 నుండి ఉ. 7:38 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:32 నుండి తె. 5:20 వరకు అమృత ఘడియలు సా. 6:36 నుండి రా. 8:24 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:45 నుండి మ. 12:34 వరకు గమనిక: “ం” అనగా మరుసటి రోజున



# ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుపై కుట్ర?

## నరసరావుపేట రాజకీయంలో సంచలనం



పాశ్చత్య దేశాల్లో విద్యనభ్యసించి, సొంత గడ్డపై మూడు దశాబ్దాలుగా తక్కువ ఖర్చుతోనే వైద్య సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందిన డాక్టర్ చదలవాడ అరవిందబాబు రాజకీయ జీవితం, వ్యాపారాలపై కొందరు కావాలనే విషప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో ఓటములను తట్టుకుని, 2024 ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన ఆయనను రాజకీయంగా, సామాజికంగా దెబ్బతీసేందుకు పక్కా వ్యూహంతో కుట్రలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



నరసరావుపేట: బ్రిటన్ వంటి విదేశాల్లో ఆర్థోపెడిక్ వైద్యుడిగా చదువుకున్న అరవిందబాబు, మహానగరాల్లో ప్రాక్టీస్ చేసే అవకాశం ఉన్నా సొంత ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో నరసరావుపేట వచ్చారు. పుట్టుకతోనే కాళ్ళు, కీళ్ళ సమస్యలతో బాధపడే పేద పిల్లలకు నయం చేస్తూ, కరోనా కష్టకాలంలోనూ అమూల్య హాస్పిటల్ ద్వారా నిరంతరం ప్రజ అందుబాటులో ఉంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సూత్రాలకు కట్టుబడి పదిహేనేళ్లకు పైగా పార్టీ కష్టకాలంలోనూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తీవ్ర ఒత్తిళ్లను ఎదుర్కొంటూ నారా లోకేష్ చేపట్టిన కార్యక్రమాలను ముందుండి నడిపించారు. 2019లో ఓటమి ఎదురైనా నిరాశచెందక నియోజకవర్గాన్ని వీడకుండా శ్రమించి, 2024లో వైయస్సార్సీపీ కంచుకోటగా భావించే పల్నాడు ప్రాంతంలో భారీ తరువాయి 2 వ పేజీలో..



## ఏపీఆర్ఎస్‌లను ప్రతిభా కేంద్రాలుగా తీర్చిదిద్దాలి: లోకేష్

### అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా వ్యవస్థకు రూపకల్పన

### ఏఐ శిక్షణ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లకు ఆమోదం

అమరావతి, సెప్టెంబర్ 18 : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రతిభావంతులను తయారు చేసే అత్యుత్తమ విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ 59వ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఆయన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మారుతున్న సాంకేతిక తరువాయి 2 వ పేజీలో...

# శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం రేవంత్ భేటీ

## వర్షాభావంపై కేంద్ర సహకారం కోరిన సీఎం

### ఎల్‌నినో ప్రభావంపై వినతిపత్రం సమర్పణ.. ఇళ్ల కేటాయింపులు పెంచాలని విజ్ఞప్తి



రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరారు. దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ సదస్సులో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 18: వర్షాభావం కారణంగా వ్యవసాయ రంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని, రైతులకు మద్దతు అందించేందుకు కేంద్ర సహకారం అవసరమని ముఖ్యమంత్రి తెలిపారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర పరిస్థితులకు సంబంధించిన సమగ్ర వివరాలతో వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయ అవసరాల కోసం విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని, తాగునీరు మరియు తరువాయి 2 వ పేజీలో..



## అలయ్ బలయ్‌కి ఆహ్వానం

హైదరాబాద్, సెప్టెంబర్ 18: మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి కూడా ఆయన వెంట పాల్గొన్నారు. అలయ్ బలయ్ కార్యక్ర మానికి సంబంధించిన ఏర్పాట్లు, ప్రాధాన్యతపై గవర్నర్‌కు -2 వ పేజీలో..



## విశాఖకు భారీ ఐటీ పెట్టుబడుల వరం

### చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయాలు

### లోకేశ్ చొరవతో పెట్టుబడుల ప్రవాహం

### డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ కేంద్రాలకు ఆమోదం

### యువతకు వేలాది ఉద్యోగాల అవకాశం

ఆంధ్రప్రదేశ్‌ను సమాచార సాంకేతిక రంగంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.



అమరావతి, సెప్టెంబర్ 18: రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా విశాఖపట్నాన్ని అంతర్జాతీయ స్థాయి సాంకేతిక కేంద్రంగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ సమావేశంలో మొత్తం 10 సమాచార సాంకేతిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ. 526.25 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఆమోదం పొందిన ప్రాజెక్టులలో అధిక భాగం



## మిషన్ భగీరథకు నీటి సరఫరా వేగవంతం

### నార్లాపూర్ నుంచి పంపింగ్ పనుల పరిశీలన

### రూ.200 కోట్లతో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు

### తాగునీటి కొరత నివారణకు చర్యలు

### పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం

### మంత్రి జూపల్లి కృష్ణారావు

2



## గోదావరి పుష్కరాలకు ఘన సన్నాహాలు

### 2027 పుష్కరాలపై కేబినెట్ కమిటీ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 18 :2027 సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాలను తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచేలా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు కార్యాచరణను ప్రారంభించింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పుష్కరాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు రెవెన్యూ, గృహనిర్మాణ, తరువాయి 2 వ పేజీలో...

# ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుపై కుట్ర?

**మొదటి పేజీ తరువాయి**

విజయం సాధించారు. కూటమి భాగస్వామ్య పక్షాలైన జనసేన, బీజేపీలను సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గాన్ని కూటమికి అడ్డగా మార్చారు.

లిలిఅభివృద్ధి పనులు -- క్యారెక్టర్ అస్సాసినేషన్ కుట్రలులిలి

ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తన వ్యాపారాలను పక్కన పెట్టి, వల్లపు చెరువు అభివృద్ధి, నియోజకవర్గంలో రహదారులు, సీఎంఆర్ఎఫ్ (జవీ=ఖీ) నిధుల సత్వర పంపిణీ, పెండింగ్ బిల్లుల విడుదలపై దృష్టి సారించారు. అయితే, ఆయన వైఖరి నచ్చని కొందరు రాజకీయ శక్తులు ఓ వర్గం మీడియా ద్వారా అసత్య ప్రచారానికి తెరలేపినట్లు ప్రచారం జరుగుతోంది.

లిలిఅసత్య ప్రచారం:లిలి అరవిందబాబు ఆస్పత్రి ఎన్టీఆర్ వైద్య సేవ, ఆర్ఎక్స్ గుర్తింపును ప్రభుత్వం రద్దు చేసిందని, సీఎంఆర్ఎఫ్ నిధులు ఆపేశారని నిరాధార వార్తలు ప్రసారం చేయడం.

లి లిలిఅనుకూల మీడియా పాత్ర:లిలి కూటమి ప్రభుత్వానికి మద్దతుగా ఉండే కొన్ని మీడియా సంస్థల నుంచే ఈ తరహా దుష్ప్రచారం రావడం వెనుక సొంత పార్టీ లేదా కూటమిలోని కొందరు అసంతృప్త నేతల కుట్ర ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

లక్ష్యం: నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎదుగుతున్న అరవిందబాబును మానసికంగా కృంగదీసి, రాజకీయంగా ఆ స్థానాన్ని చేజిక్కించుకునేందుకు కొన్ని శక్తులు పావులు కదుపుతున్నాయనే చర్చ సాగుతోంది.

ప్రజల్లో చెక్కుచెదరని నమ్మకం

గత ముప్పై ఏళ్లుగా ఆయన అందించిన వైద్య సేవలు, సౌమ్య స్వభావం తెలిసిన నరసరావుపేట ప్రజలు ఈ దుష్ప్రచారాన్ని నమ్మే పరిస్థితి లేదని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యాపారాలు, ఆస్పత్రులపై బురద చల్లే ప్రయత్నాలు చేయడం పట్ల నియోజకవర్గ ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతున్న ప్రజాప్రతినిధిపై జరుగుతున్న ఈ కుట్రలను అధిష్టానం కూడా తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అలయ్ బలయ్‌కి ఆహ్వానం

**మొదటి పేజీ తరువాయి**

వివరించారు. అక్టోబర్ 22న హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న అలయ్ బలయ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని బండారు దత్తాత్రేయ గవర్నర్‌ను ఆహ్వానించారు. తెలంగాణలో సామాజిక ఐక్యత, సాంస్కృతిక సమన్వయానికి చిహ్నంగా నిలిచిన ఈ కార్యక్రమం ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించబడుతోందని తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలు, ఆచారాలు, కళా వైభవాన్ని ప్రజలకు చేరువ చేసే వేదికగా అలయ్ బలయ్ గుర్తింపు పొందిందని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు ఒకే వేదికపై కలుసుకుని పరస్పర అభినందనలు తెలియజేసుకునే అరుదైన అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో తెలంగాణ సామాజిక, సాంస్కృతిక అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. రాష్ట్రంలో సంప్రదాయ విలువలను పరిరక్షిస్తూ యువతకు వాటి ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన అవసరంపై అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలిసింది.

అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందించే వేడుకగా ప్రత్యేక గుర్తింపు పొందిందని, వివిధ వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఏడాది కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని తెలిపారు. భేటీ ముగింపులో బండారు దత్తాత్రేయ గవర్నర్‌కు అధికారిక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమానికి హాజరై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తన మద్దతు అందించాలని కోరగా, గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు నిర్వాహక వర్గాలు వెల్లడించాయి.

# గోదావరి పుష్కరాలకు ఘన సన్నాహాలు

**మొదటి పేజీ తరువాయి**

సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రధాన పుణ్యక్షేత్రాలు, దేవాలయాలు, పుష్కర ఘాట్ల అభివృద్ధిపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ల విస్తరణ, రహదారుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలని నిర్ణయించారు. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, అత్యవసర వైద్య సేవలు, భద్రతా చర్యలపై కూడా సమగ్ర ప్రణాళిక రూపొందించనున్నారు. గత పుష్కరాల అనుభవాలను పరిశీలించి ఎక్కడైనా ఎదురైన లోపాలను ఈసారి పునరావృతం కాకుండా చూడాలని సమావేశంలో అభిప్రాయపడారు. ముఖ్యంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పుష్కరాల సందర్భంగా తాత్కాలిక వసతి కేంద్రాలు, విశ్రాంతి ప్రాంగణాలు, వైద్య శిబిరాలు, సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించే అంశంపై కూడా చర్చించారు. భక్తులకు అవసరమైన సమాచారం సులభంగా అందేలా సాంకేతిక సదుపాయాలను వినియోగించాలని సమావేశం నిర్ణయించింది.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. భక్తుల ఆధ్యాత్మిక అనుభూతికి ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ముందస్తు చర్యలు చేపడుతోందని వెల్లడించారు. గోదావరి పుష్కరాలు-2027ను దేశవ్యాప్తంగా ఆదర్శవంతమైన ఆధ్యాత్మిక మహోత్సవంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణను రూపొందిస్తోంది. మౌలిక వసతుల అభివృద్ధి నుంచి భక్తుల భద్రత వరకు ప్రతి అంశంలో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని నిర్ణయించిన ప్రభుత్వం, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పే విధంగా పుష్కరాలను నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు సమావేశంలో స్పష్టం చేసింది.

# ప్రతిభా కేంద్రాలుగా తీర్చిదిద్దాలి: లోకేష్

**మొదటి పేజీ తరువాయి**

పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలు కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా భవిష్యత్ నాయకులు, శాస్త్రవేత్తలు, పరిపాలనా అధికారులు తయారయ్యే కేంద్రాలుగా మారాలని అన్నారు. ఇప్పటివరకు ఈ విద్యాసంస్థల్లో చదివిన అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ అధికారులుగా ఎదిగిన విషయాన్ని గుర్తు చేస్తూ మరింత మంది ప్రతిభావంతులను తయారుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే చర్యలను కూడా కొనసాగించాలని సూచించారు. సాంకేతిక రంగంలో వేగంగా జరుగుతున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు శిక్షణను తప్పనిసరి చేయాలని సమావేశం నిర్ణయించింది. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండేలా అత్యాధునిక కంప్యూటర్ ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పది రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గవర్నింగ్ బాడీ ఆమోదం తెలిపింది. విద్యా నాణ్యతను పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయనున్నారు. విద్యార్థులకు ఉన్నత స్థాయి పోటీ పరీక్షల శిక్షణ అందించేందుకు కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ--జేఈఈ, నీట్ అకాడమీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# భగీరథకు నీటి సరఫరా వేగవంతం

**నార్లాపూర్ నుంచి పంపింగ్ పనుల పరిశీలన మంత్రి జూపల్లి**

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 18: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలోని పలు జలాశయాలకు నీటి ప్రవాహం తగ్గుతున్న నేపథ్యంలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి మిషన్ భగీరథకు నీటిని తరలించేందుకు రూ.200 కోట్ల వ్యయంతో చేపడుతున్న పంపింగ్ వ్యవస్థ పనులను మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రధాన కాలువ పరిధిలోని సున్నపుతాండ సమీప ప్రాంతంలో మిషన్ భగీరథకు నీటిని సరఫరా చేయడానికి ప్రత్యేక పంపింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. ఈ వ్యవస్థ ద్వారా అవసరమైన సమయంలో తాగునీటి సరఫరాను నిరంతరాయంగా కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ప్రాజెక్టు పూర్తయితే పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశముందని అధికారులు వివరించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా నదుల్లో నీటి ప్రవాహం తగ్గిపోవడంతో జలాశయాల నీటి నిల్వలపై ఒత్తిడి పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ పరిస్థితిని ముందుగానే అంచనా వేసి ప్రభుత్వం ప్రత్యామ్నాయ నీటి వనరులను వినియోగించే దిశగా చర్యలు చేపడుతోందన్నారు. కేఎల్ఐ ప్రాజెక్టుతో పాటు పాలమూరు-రంగారెడ్డి రిజర్వాయర్ నీటిని కూడా మిషన్ భగీరథ అవసరాలకు వినియోగించేలా చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. పరిశీలన సందర్భంగా పంపింగ్ స్టేషన్లు, పైపులైన్ల నిర్మాణం, విద్యుత్ సరఫరా ఏర్పాట్లు, నీటి తరలింపు సామర్థ్యంపై అధికారులు మంత్రికి వివరాలు అందించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో తాగునీరు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించాలని జూపల్లి కృష్ణారావు అన్నారు.

# శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం రేవంత్ భేటీ

**మొదటి పేజీ తరువాయి**

విద్యుత్ కొరత తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలను అప్రమత్తం చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించే చర్యలు చేపడుతున్నామని సీఎం పేర్కొన్నారు. పంటల మార్పిడికి రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సహకారం అందించాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని స్థిరీకరించేందుకు పలు కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు వివరించారు.

వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో పండ్లు, కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రైతులకు మెరుగైన ధరలు, మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంలో ఈ ప్రాజెక్టు కీలకంగా మారుతుందని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద మొదటి విడతలో రాష్ట్రానికి రెండు లక్షల ఇళ్లను కేటాయించినందుకు కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన గ్రామీణ కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన 9.56 లక్షల ఇళ్లను కూడా కేటాయించాలని కోరారు. పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడంతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు వివరించి, రాష్ట్ర సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర సహకారం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

# విశాఖకు భారీ ఐటీ పెట్టుబడుల వరం

**మొదటి పేజీ తరువాయి**

విశాఖపట్నంలో ఏర్పాటు కానుండటంతో నగర ఆర్థికాభివృద్ధికి కొత్త ఊపు రానుంది. పెట్టుబడుల రాకతో పాటు ఆధునిక సాంకేతిక రంగాల్లో కొత్త అవకాశాలు కూడా అందుబాటులోకి రానున్నాయని అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్ర సమాచార సాంకేతిక శాఖ చేపడుతున్న చర్యలు, పెట్టుబడిదారులకు కల్పిస్తున్న సౌకర్యాలు ఫలితాలను ఇస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో అనుకూల పారిశ్రామిక వాతావరణం, మెరుగైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన యువత లభ్యత వంటి అంశాలు ప్రముఖ సంస్థలను ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కూడా రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఆమోదం పొందిన ప్రాజెక్టులలో ప్రముఖ అంతర్జాతీయ కన్సల్టింగ్ సంస్థ డెలాయిట్ విశాఖపట్నంలో అత్యాధునిక కార్యకలాపాల కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. రూ.43.75 కోట్ల పెట్టుబడితో 2,500 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ కేంద్రం ద్వారా వివిధ సాంకేతిక సేవలు అందించనున్నారు. సంస్థ కార్యకలాపాల ప్రారంభంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. విశాఖలో ఉన్న ప్రతిభావంతులైన యువకులకు ఇది ఒక ముఖ్య అవకాశంగా భావిస్తున్నారు.

అదే విధంగా ముత్తూట్ ఫిన్‌కార్ప్ సంస్థ రూ.100 కోట్ల పెట్టుబడితో సమాచార సాంకేతికత, కృత్రిమ మేధస్సు ఆధారిత కార్యకలాపాల కోసం 2,400 సీట్ల సామర్థ్యంతో భారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ సంస్థల ప్రాజెక్టుల ద్వారానే దాదాపు ఐదు వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో ఉన్నత సాంకేతిక రంగాల అభివృద్ధికి బలమైన పునాది వేయనున్నాయని అధికారులు భావిస్తున్నారు. మొత్తం ఆమోదం పొందిన 10 ప్రాజెక్టులలో ఏడు ప్రాజెక్టులు క్వాంటం సాంకేతికతకు సంబంధించినవిగా ఉండటం విశేషం. భవిష్యత్ ప్రపంచ సాంకేతిక రంగాన్ని ప్రభావితం చేసే ఈ రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

# నేటి రాశి ఫలాలు

మేషం: భాగస్వామ్య వ్యాపారాలలో ఆలోచనలు స్థిరంగా ఉండవు. ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఉంటాయి. దూరప్రయాణాల వలన తగిన విశ్రాంతి ఉండదు. ఉద్యోగాలలో అధికారులతో సమస్యలు తప్పవు. ఆదాయానికి మించి ఖర్చులు పెరుగుతాయి. బంధువులతో చిన్నపాటి వివాదాలు తప్పవు.

వృషభం: నూతన వాహన సౌఖ్యం ఉన్నది. ఆర్థిక వ్యవహారాలలో ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులతో సఖ్యతగా వ్యవహరిస్తారు. ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. చిన్ననాటి మిత్రులతో విందువినోదాల కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

మిథునం: చిన్నపాటి ఆరోగ్య సమస్యలు తప్పవు. వ్యాపార, ఉద్యోగాలలో ఊహించని సమస్యలు ఎదురవుతాయి. అనుకున్న సమయానికి అనుకున్న పనులు పూర్తి చేయలేరు. ఇంటా బయట బాధ్యతలు పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. వృథా ఖర్చులు పెరుగుతాయి. ముఖ్యమైన వ్యవహారాల్లో మీ కష్టం ఫలించదు.

కర్కాటకం: ఆకస్మిక ధన లాభ సూచనలున్నవి. ముఖ్యమైన కార్యక్రమాలు కార్యరూపం దాలుస్తాయి. వ్యాపార, ఉద్యోగాలు ఉత్సాహంగా సాగుతాయి. నిరుద్యోగ ప్రయత్నాలు లాభసాటిగా సాగుతాయి. బంధుమిత్రుల నుండి అందిన సమాచారం ఆశ్చర్యం కలిగిస్తుంది. సన్నిహితులతో వివాదాలు సర్దుబాటు కాగలవు.

సింహం: ఉద్యోగస్తులకు పదోన్నతులు పెరుగుతాయి. నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఆదాయ మార్గాలు పెరుగుతాయి. వ్యాపారాలు అనుకూలంగా సాగుతాయి. విద్యా విషయాలు సంతృప్తికరంగా ఉంటాయి. సోదరులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ధనసహాయం అందిస్తారు.

కన్య: వ్యాపార, ఉద్యోగాలలో ఊహించని వివాదాలు కలుగుతాయి. ఇంటా బయట బాధ్యతలు భారంగా మారతాయి. నూతన ఋణ ప్రయత్నాలు అంతగా కలిసిరావు. దూర ప్రయాణాలు వాయిదా పడతాయి. కుటుంబ సభ్యుల ప్రవర్తన వలన మానసిక ప్రశాంతత లోపిస్తుంది. చేపట్టిన పనుల్లో అవాంతరాలు ఉంటాయి.

తుల: ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలి. బంధువర్గం వారితో అకారణ వివాదాలు కలుగుతాయి. ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. వ్యాపార, ఉద్యోగాలలో స్థానచలన సూచనలు ఉన్నవి. కొన్ని పనులలో రెండు రకములైన ఆలోచనలతో నష్టాలు తప్పవు.

వృశ్చికం: వృత్తి వ్యాపారాలలో మీ అంచనాలు నిజమవుతాయి. నిరుద్యోగులకు నూతన ఉద్యోగప్రాప్తి కలుగుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలు ఆశాజనకంగా సాగుతాయి. వాహన కొనుగోలు చేస్తారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

ధనస్సు: నూతన గృహ నిర్మాణ ప్రయత్నాలు ప్రారంభిస్తారు. నిరుద్యోగ ప్రయత్నాలు సానుకూలమౌతాయి. వ్యాపారాలు గతం కంటే మెరుగవుతాయి. ఉద్యోగాలలో అనుకూల వాతావరణం ఉంటుంది. చిన్ననాటి స్నేహితుల నుంచి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. ఆకస్మిక ధనలాభ సూచనలు ఉన్నవి.

మకరం: వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. సోదరులతో ఆస్థి వివాదాలు చికాకు పరుస్తాయి. ఆదాయానికి మించి ఖర్చులు ఉంటాయి. మానసిక సమస్యలు బాధిస్తాయి. ఉద్యోగాలలో సమస్యలు తప్పవు. ఇతరులకు మాట ఇవ్వటం మంచిది కాదు. కుటుంబ వాతావరణం గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ఒక విషయంలో బంధువర్గం నుండి విమర్శలు తప్పవు. ఇతరులపై మీ అభిప్రాయాన్ని మార్చుకోవడం మంచిది. కొన్ని వ్యవహారాలలో మీ అంచనాలు తప్పుతాయి. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగ వాతావరణం గందరగోళంగా ఉంటుంది. చేపట్టిన పనులలో కష్టానికి తగ్గ ఫలితం దక్కదు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

మీనం: నూతన వ్యాపారాలు ప్రారంభించిన లాభాలు అందుకుంటారు. ఆదాయం పెరుగుతుంది. సన్నిహితులతో గృహమున ఆనందంగా గడుపుతారు. ఉద్యోగస్తులకు పదోన్నతుల పెరుగుతాయి. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగాలలో మీ సేవలకు గుర్తింపు పొందుతారు. సోదరులతో వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి.



# శ్వేత సంపాదకీయం

**శనివారం 19-9-2026**

## ప్రకృతి వనరులపై తీవ్రమవుతున్న ఒత్తిడి

ప్రపంచవ్యాప్తంగా నగరీకరణ వేగంగా పెరుగుతోంది. మెరుగైన ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కోసం ప్రజలు గ్రామాల నుంచి నగరాలకు వలస వెళ్తున్నారు. ఫలితంగా నగరాలు విస్తరిస్తూ కొత్త నివాస ప్రాంతాలు, పరిశ్రమలు, వాణిజ్య కేంద్రాలు ఏర్పడుతున్నాయి. ఆర్థికాభివృద్ధికి నగరీకరణ కీలకమైనప్పటికీ, పర్యావరణంపై దీని ప్రభావం రోజురోజుకు ఆందోళనకరంగా మారుతోంది. అభివృద్ధి మరియు ప్రకృతి పరిరక్షణ మధ్య సమతుల్యత లేకపోతే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. నగరాల విస్తరణ కోసం పెద్దఎత్తున చెట్లను తొలగించడం, వ్యవసాయ భూములను నిర్మాణాలకు వినియోగించడం సాధారణంగా మారింది. ఒకప్పుడు పచ్చదనంతో కళకళలాడిన ప్రాంతాలు ఇప్పుడు కాంక్రీట్ అరణ్యాలుగా మారుతున్నాయి. చెట్ల సంఖ్య తగ్గిపోవడంతో గాలి నాణ్యత క్షీణిస్తోంది. పక్షులు, చిన్న జీవరాశులు తమ సహజ నివాసాలను కోల్పోతున్నాయి. జీవ వైవిధ్యానికి ఇది పెద్ద ముప్పుగా పరిణమిస్తోంది.

నగరీకరణతో వాహనాల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. రహదారులపై పెరుగుతున్న రద్దీ కారణంగా వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. వాహనాల నుంచి వెలువడే కాలుష్య వాయువులు మానవ ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా వాతావరణ మార్పులకు కూడా కారణమవుతున్నాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడేవారిపై దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాలు కూడా సమస్యను మరింత పెంచుతున్నాయి. నగరాల్లో కాంక్రీట్ నిర్మాణాలు పెరగడం వల్ల ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. దీనిని పట్టణ ఉష్ణద్వీప ప్రభావంగా పేర్కొంటారు. చెట్లు, ఖాళీ భూములు తగ్గిపోవడంతో వేడి నిల్వ అయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. ఫలితంగా వేసవికాలంలో నగరాలు గ్రామీణ ప్రాంతాల కంటే ఎక్కువ వేడిని అనుభవిస్తున్నాయి. ఇది విద్యుత్ వినియోగాన్ని పెంచడమే కాకుండా ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోంది.

నగరీకరణతో నీటి వనరులపై ఒత్తిడి పెరుగుతోంది. పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చేందుకు భూగర్భ జలాలను అధికంగా వినియోగిస్తున్నారు. చెరువులు, కుంటలు, వాగులు ఆక్రమణలకు గురవుతుండటంతో వర్షపు నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతోంది. ఫలితంగా ఒకవైపు నీటి కొరత, మరోవైపు భారీ వర్షాల సమయంలో వరదల సమస్యలు ఎదురవుతున్నాయి. ఇది ప్రణాళికా రహిత నగరీకరణకు స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తోంది. వ్యర్థాల నిర్వహణ కూడా నగరాల ముందున్న ప్రధాన సవాలుగా మారింది. జనాభా పెరుగుతున్న కొద్దీ ఘన వ్యర్థాలు, ప్లాస్టిక్ చెత్త, మురుగునీటి పరిమాణం పెరుగుతోంది. సరైన నిర్వహణ లేకపోతే ఇవి భూమి, నీరు, గాలిని కలుషితం చేస్తున్నాయి. చెత్త కుప్పలు ప్రజారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

పర్యావరణంపై నగరీకరణ ప్రభావాన్ని తగ్గించడానికి సుస్థిర అభివృద్ధి విధానాలను అనుసరించాలి. నగర ప్రణాళికలో పచ్చని ప్రదేశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పార్కులు, చెరువులు, అటవీ ప్రాంతాలను సంరక్షించాలి. ప్రతి కొత్త నిర్మాణ ప్రాజెక్టులో పర్యావరణ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలి. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వాహనాల వినియోగాన్ని తగ్గించవచ్చు. వర్షపు నీటి సంరక్షణ, సౌరశక్తి వినియోగం, వ్యర్థాల పునర్వినియోగం వంటి చర్యలు నగరాలను పర్యావరణహితంగా మార్చగలవు. ప్రజలు కూడా తమ జీవనశైలిలో మార్పులు తీసుకురావాలి. ఒక చెట్టు నాటడం నుంచి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వరకు ప్రతి చర్య పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. ప్రభుత్వాల కృషితో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకం.

నగరీకరణను పూర్తిగా అడ్డుకోవడం సాధ్యం కాదు. కానీ దానిని ప్రకృతి అనుకూలంగా మలచడం మాత్రం మన చేతుల్లో ఉంది. అభివృద్ధి కోసం ప్రకృతిని త్యాగం చేయడం తాత్కాలిక లాభాలను అందించవచ్చు. అయితే దీర్ఘకాలంలో అదే అభివృద్ధికి ముప్పుగా మారే అవకాశం ఉంది. అందువల్ల ఆర్థిక పురోగతితో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. నగరాలు దేశాభివృద్ధికి చోదక శక్తులుగా నిలుస్తున్నాయి. కానీ అవి జీవనయోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన గాలి, తగిన నీటి వనరులు, పచ్చదనం, ఆరోగ్యకరమైన పర్యావరణం అవసరం. ప్రకృతిని కాపాడుకుంటూ అభివృద్ధి సాధించగలిగినప్పుడే నిజమైన నగరీకరణ సాధ్యమవుతుంది. భవిష్యత్ తరాలకు నివసించదగిన నగరాలను అందించడం నేటి సమాజం ముందున్న అత్యంత ముఖ్యమైన బాధ్యత.



## గణేష్ మహారాజ్‌కు సాంప్రదాయ వీడ్కోలు

కాప్రా సెప్టెంబర్ 18 (స్టార్ న్యూస్) : కుషాయిగూడ నాగార్జున నగర్ కాలనీ లోని విజయలక్ష్మి టెక్స్ టైల్స్ వారి గణనాధుని నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ పద్ధతిలో సుమారు 200 మంది మహిళలు కేరళ సాంప్రదాయ వస్త్రాలను ధరించి మంగళహారతులతో భాజా భజంత్రీల తో ఊరేగింపుగా కాప్రా చెరువు వద్దకు నిమజ్జన ర్యాలీ నిర్వహించారు. వారి గణనాధుని ఊరేగింపు కార్యక్రమంలో కుషాయిగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సై వెంకన్న ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా ప్రతి ఒక్క కాలనీలలో కూడా ఇలా మన సాంప్రదాయ పద్ధతిలో గణనాధుని ఊరేగింపు నిర్వహించాలని వారు ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు. అదేవిధంగా సాంప్రదాయ పద్ధతిలో గణనాధుని నిమజ్జనం నిర్వహించినందుకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ నియోజకవర్గం కో-కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వాహకులు మమతా సురేష్ లను



శాలువాతో ప్రత్యేకంగా కాప్రా చెరువు ఉత్సవ సమితి స్టేజి వద్ద సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరం శైలజ వెంకటరెడ్డి, ధరణి హాస్పిటల్ అధినేత శ్రీలక్ష్మి శ్రీకర్, శ్రీకాంత్, మరియు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కమల్ పంత్, పవన్ కుమార్, అప్పి నాయి, రాజు వంశరాజ్, సురేష్ నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు






### మంగళంపల్లికి నివాళులర్పించిన ఎంపీ ఈటల

హైదరాబాద్, సెప్టెంబర్ 18: శ్రీ త్యాగరాయ గణ సభ ప్రధాన హాల్, చిక్కడపల్లి లో జాతీయ సంగీత కళాకారుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎల్.వి. చిన్నారావు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మవిభూషణ్ డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ 96వ జయంతి మహోత్సవంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ తదితరులు.



## కాప్రా సర్కిల్లో ప్రారంభమైన పారిశుద్ధ్య మాస ఉత్సవాలు

కాప్రా, సెప్టెంబర్ 18 (స్టార్ న్యూస్) : స్వచ్ భారత్ కార్యక్రమాల్లో భాగంగా "స్వచ్ఛతాహి సేవ "అనే నినాదంతో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పలు కార్యక్రమాలు చేపట్టారు ఇందులో భాగంగా అక్టోబర్ 17 వ తేదీ వరకు స్కూళ్లలో మరియు కాలనీలలో విద్యార్థినీ విద్యార్థులచే, పౌరులచే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది . ఈ కార్యక్రమం లో భాగంగా ఈరోజు జిల్లా పరిషత్ హై స్కూల్, కుషాయిగూడ మాస్టర్ మైండ్స్ స్కూల్ కమలానగర్, స్కూళ్లలో విద్యార్థినీ విద్యార్థులకు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవ వేయకుండా ఇంటిలోనే నాలుగు విధాలుగా అనగా1. డ్రైవేస్ట్, 2.వెట్ వేస్ట్ 3.సానిటరీ వేస్ట్, 4.స్పెషల్ కేర్ వేస్ట్, అని విడదీసి చెత్తను మున్సిపల్ ఆటో వారికి మాత్రమే అందించాలని, ఇలా చెత్తను వేరు



చేయకపోవడం వలన కలిగే అనర్థాలను వేరు చేయడం వలన వచ్చే ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కాపుర సర్కిల్ రవీంద్ర సాగర్ మాట్లాడుతూ చెత్తను విడదీయడం వలన ఎరువు తయారు చేయడము వస్తువులను రీసైకిల్ రెడ్యూస్ అనే విధానం ద్వారా వస్తువులను పొడి చెత్తను తిరిగి ఉపయోగించుకొని, తడి చెత్తను ఎరువుగా మార్చడం, సానిటరీ విష్ణు ప్రత్యేక విధానం ద్వారా ఆరోగ్యానికి హాని కలుగకుండా నిర్మూలించే విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ అందరూ ఈ విషయాన్ని పాటించి ప్రజారోగ్యము పారిశుద్యానికి తద్వారా సమాజాభివృద్ధికి దేశాభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు అనంతరం అందరూ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, మాస్టర్ మైండ్స్ పాఠశాల, ప్రిన్సిపల్ ఆర్.లత మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్,డి.ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ ఎస్ ఎఫ్ ఏలు లక్ష్మి, అంజలి పాల్గొన్నారు

# సైదాబాద్‌లోని అబ్జర్వేషన్ హోమ్ తనిఖీ

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

హైదరాబాద్, సైదాబాద్: హైదరాబాద్‌లోని నాంపల్లి సెషన్స్ డివిజన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (ఋూూ) కార్యదర్శి శ్రీమతి ఎ. శ్రీదేవి ఈ రోజు సైదాబాద్‌లోని బాలుర అబ్జర్వేషన్ హోమ్ మరియు జచీజ (సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లల కేంద్రం) కేంద్రాన్ని సందర్శించారు. ఆమె అక్కడ ఉన్న వసతులు మరియు పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాల నిర్వహణను పరిశీలించారు.

ఈ పర్యటనలో, అబ్జర్వేషన్ హోమ్‌లో వసతి, ఆహారం, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్య, భద్రత, కౌన్సెలింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాల వంటి అంశాలను ఆమె పరిశీలించారు. పిల్లల సమస్యలు, అవసరాలు మరియు వారికి అందుతున్న సేవల నాణ్యతను తెలుసుకోవడానికి ఆమె వారితో ముచ్చటించారు.

అనంతరం, ఆమె జచీజ కేంద్రాన్ని సందర్శించి, సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు; ముఖ్యంగా వారి భద్రత, వసతి, వైద్య సేవలు, విద్య మరియు కౌన్సెలింగ్ అంశాలపై దృష్టి సారించారు. పిల్లల హక్కుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మరియు న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా పిల్లలకు అందుబాటులో ఉన్న న్యాయ సహాయం, సంక్షేమ పథకాలు మరియు ఇతర సేవలు సకాలంలో అందేలా చూడాలని శ్రీమతి ఎ. శ్రీదేవి అధికారులను ఆదేశించారు. పిల్లల సంక్షేమం, రక్షణ మరియు పునరావాసానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వేషన్ హోమ్ మరియు జచీజ కేంద్రం సిబ్బందితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







## గోషామహల్ పోలీస్ స్టేషన్ పరిధిలో

# హత్యాయత్నం

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 345/2026, బి.ఎన్.ఎస్. (దీచీూ) చట్టంలోని సెక్షన్లు 109(1), 115(2), 324(2), 351(2), 329(3), 74, 292, 352 తీ/ష 3(5) కింద నమోదైన కేసులో నలుగురు (04) నిందితులను గోషామహల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నిందితుల వివరాలు:

ఉమేష్ కుమార్ తోష్నివాల్, తండ్రి: మరణించిన బ్రిజ్ గోపాల్ తోష్నివాల్, నివాసం: సీతారాంపేట్, మంగళహాట్, హైదరాబాద్.

ఏక్తా తోష్నివాల్, తండ్రి: ఉమేష్ కుమార్ తోష్నివాల్, నివాసం: సీతారాంపేట్, మంగళహాట్, హైదరాబాద్.

ఉమ తోష్నివాల్, భర్త: ఉమేష్ కుమార్ తోష్నివాల్, నివాసం: సీతారాంపేట్, మంగళహాట్, హైదరాబాద్.

కవిత తోష్నివాల్, భర్త: ఉమేష్ కుమార్ తోష్నివాల్, నివాసం: సీతారాంపేట్, మంగళహాట్, హైదరాబాద్.

సంక్షిప్త వివరాలు:

తేదీ 16-09-2026 మధ్యాహ్నం సుమారు 12:00 గంటల సమయంలో, ఫిర్యాదుదారురాలైన స్వప్న బేగంబజార్ ఛత్రి వద్ద ఉన్న తన దుకాణంలో ఉండగా, మట్టి బస్తాల మార్పిడి విషయమై ఉమేష్ తోష్నివాల్ మరియు ఇతరులు ఆమెపై దాడి చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. బాధితురాలు గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సమయంలో, ఉమేష్ భార్యలు ఉమ, కవిత, కూతురు ఏక్తా మరియు ఇతరులు దుకాణంలోకి అక్రమంగా ప్రవేశించి, ఆస్తిని ధ్వంసం చేసి, దాదాపు రూ. 70,000/- విలువగల సామగ్రిని అపహరించారు. అంతేకాకుండా, ఫిర్యాదుదారురాలి తల్లి సత్యవతి (65), కూలీ శశికళ (50), మరో కూలీ నందుపై దాడి చేశారు. ఫిర్యాదుదారురాలి తల్లి కుడి మణికట్టు విరిగిందని, నిందితులు పదునైన చెక్కకర్రతో దాడి చేయడానికి ప్రయత్నించి, ఆమెకు మరియు ఆమె కుటుంబ సభ్యులకు ప్రాణభయకరమైన బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. గోషామహల్ పోలీసులు క్రైమ్ నెం. 345/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో భాగంగా నిందితులు ూా-1 నుండి ూా-4 లు వారి దుకాణంలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో, వెంటనే గోషామహల్ పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు తాము నేరానికి పాల్పడినట్లు అంగీకరించారు. నిందితులు ూా1 మరియు ూా2 లు గతంలో కూడా క్రిమినల్ కేసుల్లో ప్రమేయం కలిగి ఉండటంతో, వెంటనే వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



# పచ్చదనంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు

**మొక్కలు నాటి సంరక్షించాలి..**
**ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి**

**.... జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

చందర్లపాడు: సెప్టెంబర్ 18,2026. లిపర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, కాలుష్య నియంత్రణ, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. నెట్ జీరో-- ఆరోగ్యకరమైన క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామంలోని గురుకుల పాఠశాలలో “అనంత ఆరణ్య ప్లాంటేషన్” కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తోకలిసి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ స్వయంగా మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పచ్చదనం పెంపుతో విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. నాటిన మొక్కలను సంరక్షించి అవి వృక్షాలుగా ఎదిగేలా చూడాలని సూచించారు. అనంతరం స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చందర్లపాడు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు ర్యాలీలో పాల్గొని “పరిశుభ్రమైన గ్రామం--పచ్చని గ్రామం” అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. గ్రామంలో పరిశుభ్రత పాటించడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం ఒక్కటే కాకుండా వాటిని నిరంతరం సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలను కోరారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, పచ్చదనం ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో నందిగామ ఆర్డీవో గడ్డిపాటి అనిల్ కుమార్, డిపిఓ సీతా మహాలక్ష్మి, తహసీల్దార్ వాసిరెడ్డి రామకోటేశ్వరరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సుస్థిర ఆర్థిక వృద్ధికి వ్యూహాత్మక అడుగులు..

**అమరావతి ఎకనమిక్ రీజియన్‌తో సరికొత్త పారిశ్రామిక స్వరూపం**

**ఏఈఆర్‌లో ఎన్‌టీఆర్ జిల్లా భాగం కావడం గర్వకారణం**

**ప్రత్యేక వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అమరావతి ఎకనమిక్ రీజియన్ (ఏఈఆర్)తో సరికొత్త ఊపు రానుందని.. పారిశ్రామిక రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అమరావతి ఎకనమిక్ రీజియన్‌లో ఎన్‌టీఆర్ జిల్లా భాగం కావడం జిల్లాకు గర్వకారణమని, ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలను మరింత పెంపొందించే దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

నవ్య రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా, దానిచుట్టూ ఉన్న జిల్లాలను అనుసంధానిస్తూ అమరావతి ఎకనామిక్ రీజియన్ పేరుతో భారీ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన ప్రణాళికల రూపకల్పనలో భాగంగా మేధోమథన చర్చలు, వర్క్‌షాప్‌లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏఈఆర్ ప్రణాళికపై జిల్లాస్థాయి భాగస్వామ్య పక్షాలతో వర్క్‌షాప్ జరిగింది.

ఈ వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, సమన్వయ శాఖల అధికారులు హాజరుగా కాగా పీడబ్ల్యూసీ ప్రతినిధి బినయ్ సోరెంగ్.. వికసిత్ భారత్ 2047 తొమ్మిది పిల్లర్స్‌తో పాటు స్వర్ణాంధ్ర విజన్‌లోని శూన్య పేదరికం, నైపుణ్యాభివృద్ధి, అగ్రి టెక్, డీప్ టెక్ తదితర పది సూత్రాలను వివరించారు. అదే విధంగా జిల్లాలో ఆర్థిక వృద్ధికి ఉన్న కీలక అవకాశాలను వివరించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలు వంటి సంప్రదాయ రంగాలతో పాటు ఐటీ, ఐటీఈఎస్, డిజిటల్ సేవలు వంటి సన్‌రైజ్ రంగాల్లోనూ అధిక వృద్ధికి అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం, రవాణా, వాణిజ్యం, పర్యాటకం తదితర రంగాల్లో ఉన్న అవకాశాలను గుర్తించి, పరస్పర అనుసంధానంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ప్రాంతానికి ఉన్న ప్రత్యేకతలు, వనరులు, నైపుణ్యాలు, మౌలిక వసతులను గుర్తించి వాటికి అనుగుణంగా క్లస్టర్ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి చేపట్టడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని.. ఈ దిశగా ఇప్పటికే దృష్టిసారించినట్లు వివరించారు. స్థానికంగా లభించే వనరులకు విలువను జోడించే పరిశ్రమలను ప్రోత్సహించడం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అవసరమైన సహకారం అందించడం, యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిపెడుతున్నామని.. అమరావతి ఎకనమిక్ రీజియన్ ద్వారా ఏర్పడే అవకాశాలను జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, యువత, మహిళా పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకునేలా అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, ప్రైవేటు రంగ భాగస్వామ్యం, స్థానిక వనరుల సమర్థ వినియోగం ద్వారా సుస్థిరమైన, సమగ్ర ఆర్థిక వృద్ధికి బాటలు వేయవచ్చని తద్వారా ఏఈఆర్‌లో కీలక ప్రాంతంగా జిల్లాను నిలబెట్టవచ్చని పేర్కొన్నారు.




# ACB వలలో ములుగు జిల్లా, గోవిందరావుపేట తహసీల్దార్

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



ఫిర్యాదుదారు భార్య, శ్రీమతి లింగాల శ్రీలత పేరు మీద పూర్వీకుల వ్యవసాయ భూమికి సంబంధించిన వారసత్వ హక్కుల బదిలీ విషయంలో అధికారికంగా అనుకూలంగా వ్యవహరించేందుకు రూ. 14,000/- లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా, ములుగు జిల్లా గోవిందరావుపేట మండల రెవెన్యూ కార్యాలయంలో నిందితుడైన అధికారి (ూూ) శ్రీ నెల్లుట్ల సృజన్ కుమార్ (గోవిందరావుపేట మండల తహసీల్దార్)ను ూాజదీ వరంగల్ రేంజ్ విభాగం రెడ్-హ్యాండెడ్‌గా పట్టుకుంది.

ఈ అధికారి మొదట రూ. 15,000/- డిమాండ్ చేయగా, బేరసారాల తర్వాత ఆ మొత్తాన్ని రూ. 14,000/-కి తగ్గించారు. ట్రాప్ ప్రక్రియలో భాగంగా, సదరు అధికారి తన కుడి చేతితో లంచం మొత్తాన్ని తీసుకుని, తన ప్యాంటు కుడి వైపు జేబులో పెట్టుకున్నారు. ఆ లంచం సొమ్మును ఆయన వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు మరియు ఆయన కుడి చేతి వేళ్ళపై నిర్వహించిన రసాయన పరీక్షలో వేళ్లు గులాబీ రంగులోకి మారడం ద్వారా సానుకూల ఫలితం వచ్చింది. తద్వారా, అక్రమ లబ్ధి పొందేందుకు సదరు అధికారి తన విధిని అక్రమంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వర్తించి, రూ. 14,000/- లంచం స్వీకరించారు. అందువల్ల, నిందితుడైన అధికారిని అరెస్టు చేసి, వరంగల్‌లోని ూాజు ఢూాజదీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరుస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి.



# ఎఫ్ఎల్ఎన్ అమలుతో విద్యా ప్రమాణాలు పెంచాలి

**గద్వాల, సెప్టెంబర్ 18**

ప్రభుత్వ పాఠశాల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా నైపుణ్యాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. ఎర్రవల్లి మండల కేంద్రంలోని 10వ బెటాలియన్‌లో నిర్వహించిన విద్యాశాఖ సమీక్ష సమావేశంలో ఆయన అధికారులతో పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణిత నైపుణ్యాల్లో ఆశించిన స్థాయిని చేరుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల నూరు శాతం హాజరు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు బోధన అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి పురోగతిని క్రమం తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు. ఎఫ్ఎల్ఎన్ ట్రాకింగ్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. బేస్‌లైన్ నివేదికల ఆధారంగా విద్యార్థుల బలహీనతలను గుర్తించి ప్రత్యేక బోధనా వ్యూహాలు అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి సృజనాత్మక బోధనా పద్ధతులు ఉపయోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి బుధవారం ప్రధానోపాధ్యాయులు సమావేశాలు నిర్వహించి విద్యార్థుల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. ప్యానెల్ తనిఖీ బృందాలు షెడ్యూల్ ప్రకారం పాఠశాలలను సందర్శించి విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, ఎఫ్ఎల్ఎన్ అమలును పరిశీలించాలని సూచించారు. పాఠశాల్లో ఉన్న లోపాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ హెచ్చరించారు. హాజరు నమోదు చేసిన అనంతరం ఇతర పనుల నిమిత్తం పాఠశాలల నుంచి వెళ్లిపోతున్నారనే నివేదికలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలపై సమీక్ష నిర్వహించి సంబంధిత ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఆధార్, అపార్, ఇతర విద్యా నమోదుల పురోగతిని మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో శిక్షణ పొందుతున్న డిప్యూటీ కలెక్టర్లు రాజ్‌కుమార్, మనోజ్‌కుమార్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# వెదురు పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

**కొత్తగూడెం, సెప్టెంబర్ 18**

ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకుని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ వెదురు పెంపకం, పర్యావరణ పరిరక్షణ, వెదురు ఆధారిత ఉపాధి అవకాశాల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ప్రకృతి పరిరక్షణలో వెదురు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. వెదురు వేగంగా పెరిగే సహజ వనరుగా ఉండటంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ముఖ్యమైన పాత్ర వహిస్తుందని కలెక్టర్ తెలిపారు. వెదురు పెంపకం ద్వారా పచ్చదనం పెరగడమే కాకుండా నేలకోతను నియంత్రించవచ్చని వివరించారు. ప్రకృతి వనరుల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం, ఫర్నిచర్ తయారీ, కాగితం పరిశ్రమ, హస్తకళలు, అలంకరణ వస్తువుల తయారీలో వెదురు విస్తృతంగా వినియోగిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. సంప్రదాయ నైపుణ్యాలకు ఆధునిక రూపకల్పన, సాంకేతికతను జోడించడం ద్వారా వెదురు ఉత్పత్తులకు మరింత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కళాకారులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెనుకబడిన తరగతులకు చెందిన కళాకారులు, చేతివృత్తిదారులను వెదురు ఆధారిత ఉత్పత్తుల తయారీ వైపు ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఉత్పత్తుల తయారీ, నాణ్యత పెంపు, విక్రయాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం, సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వెదురు ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి విజయలక్ష్మి సింధుజ, కళావతి, రమాదేవి, పిల్లి శీను, సోమయ్య, బొల్లం శ్రీనివాస్, ప్రవల్లిక, వివిధ శాఖల అధికారులు, కళాకారులు, చేతివృత్తిదారులు పాల్గొన్నారు. వెదురు ఆధారిత ఉత్పత్తుల ప్రదర్శనతో పాటు వాటి వినియోగం, ఉపాధి అవకాశాలపై చర్చలు నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా వెదురు పరిరక్షణ, పెంపకంపై అవగాహన కల్పించారు.

# గ్రామ భద్రతకు సీసీ కెమెరాల బలోపేతం

**జనగామ, సెప్టెంబర్ 18**

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝుఅ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి ఆయన అధికారులతో చర్చించారు. గ్రామాల భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు మొత్తం రూ. కోటి యాభై లక్షలు మంజూరయ్యాయని కలెక్టర్ వెల్లడించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా అన్ని గ్రామ పంచాయతీల్లో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు చేస్తున్న జిల్లాగా జనగామ నిలవబోతోందని పేర్కొన్నారు. గ్రామాల్లో భద్రతా వ్యవస్థను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల్లో నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి గ్రామంలో రెండు సీసీ టీవీ కెమెరాలను గ్రామ ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామాలకు వచ్చే, వెళ్లే వాహనాలు మరియు వ్యక్తుల కదలికలను పర్యవేక్షించేందుకు ఈ కెమెరాలు ఉపయోగపడతాయని చెప్పారు. అన్ని పనులు ప్రభుత్వ మార్గదర్శకాలు, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. మొదటి దశలో మండలాల వారీగా కెమెరాల ఏర్పాటు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల, జనగామ రూరల్, లింగాల ఘనపురం, రఘునాథపల్లి, చిల్పూర్, ఘనపూర్ స్టేషన్, జఫర్‌గడ్, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో వందల సంఖ్యలో కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో అవసరాలకు అనుగుణంగా కెమెరాల సంఖ్యను నిర్ణయించినట్లు చెప్పారు. సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుతో పాటు కేబుల్ నెట్‌వర్క్, సమగ్ర సాఫ్ట్‌వేర్ వ్యవస్థ, వీడియో వాల్స్ ఏర్పాటుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులు, మండల కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామ భద్రతతో పాటు ప్రజా ఆస్తుల రక్షణ, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును ఈ-టెండర్ విధానంలో పూర్తి స్థాయి పారదర్శకతతో అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియ నిర్వహించి సంబంధిత వెబ్‌సైట్లలో వివరాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సమావేశంలో డీపీఓ వెంకట్ రెడ్డి, ఏసీపీలు భీమ్ శర్మ, నర్సయ్య, పోలీసు అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొని ప్రాజెక్టు అమలు పై చర్చించారు.



# పాల్వంచ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**కొత్తగూడెం, సెప్టెంబర్ 18**

ప్రజారోగ్య కార్యక్రమాలు, వైద్య సేవలు సకాలంలో రోగులకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ వైద్యాధికారులను ఆదేశించారు. పాల్వంచ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఆయన ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముక్కటేశ్వరరావు నుంచి వివిధ విభాగాల పనితీరు గురించి వివరాలు తెలుసుకున్న కలెక్టర్, పురుషుల వార్డు, మహిళల వార్డు, అత్యవసర విభాగం, క్యాజువాలిటీ, డయాలసిస్ కేంద్రం, రక్త నిల్వ కేంద్రం, శస్త్రచికిత్స విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని రోగుల వివరాలు, చికిత్స విధానాలపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించి జ్వరాల కేసుల పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రస్తుతం 17 మంది జ్వర బాధితులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వైద్య సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. వార్డుల్లో ఒకే మంచంపై ఇద్దరు రోగులు ఉండటాన్ని గమనించిన కలెక్టర్ అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 80 పడకలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరిన్ని పడకలు అవసరమని అధికారులు వివరించారు. ఆసుపత్రికి అదనంగా 50 పడకలు మంజూరు చేయాలని సూపరింటెండెంట్ కోరగా, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి భవనంపై మరో అంతస్తు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపితే పరిశీలిస్తామని తెలిపారు. పెరుగుతున్న రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల విస్తరణ అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులు, చికిత్సలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. జూలూరుపాడు మండలానికి చెందిన రోగుల కుటుంబ సభ్యులు డయాలసిస్ కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జూలూరుపాడులో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని వారు కోరగా, ఆ అంశాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పూర్తి వివరాలను నమోదు చేసి నివేదిక సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ సోమరాజు దొర, రెవెన్యూ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నల్లమలలో 4జీ సేవల విస్తరణకు చర్యలు

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 18**

నల్లమల అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో సమాచార సౌకర్యాలను మెరుగుపరిచేందుకు బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల విస్తరణపై జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సమీక్ష నిర్వహించారు. జిల్లా ప్రజలకు మెరుగైన దూరసంప్రదింపుల సేవలు అందించడంతో పాటు గిరిజన ప్రాంతాల్లో డిజిటల్ అనుసంధానాన్ని బలోపేతం చేయడంపై సమావేశంలో చర్చించారు. బీఎస్ఎన్ఎల్ అధికారులతో కలిసి ప్రస్తుత పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. నల్లమల ప్రాంతంలోని చెంచు గూడాలు సహా దూర ప్రాంతాలకు మొబైల్ సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు నెట్‌వర్క్ సౌకర్యాలు సరిగా అందని ప్రాంతాలను గుర్తించి అక్కడ 4జీ సేవలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. దీనివల్ల స్థానిక ప్రజలకు సమాచార, విద్య, అత్యవసర సేవలు మరింత చేరువ కానున్నాయి. గుర్తించిన ప్రాంతాల్లో 4జీ సంతృప్తీకరణ విధానంలో కొత్త కేంద్రాల ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. అవసరమైన భూముల గుర్తింపు, అనుమతుల మంజూరు ప్రక్రియలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో టెలికమ్యూనికేషన్ మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టేటప్పుడు పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అటవీ సంపద, వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటి మధ్య సమతుల్యత ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మారుమూల ప్రాంతాల్లో మెరుగైన సమాచార సౌకర్యాలు అందుబాటులోకి వస్తే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు ప్రభుత్వ సేవలు కూడా సులభంగా చేరుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. విద్య, ఆరోగ్యం, అత్యవసర సేవల వినియోగం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, బీఎస్ఎన్ఎల్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నల్లమల ప్రాంతంలో డిజిటల్ అనుసంధానాన్ని బలోపేతం చేసే చర్యలపై విస్తృతంగా చర్చించి అవసరమైన కార్యాచరణపై నిర్ణయాలు తీసుకున్నారు.



# పెద్దపల్లి జిల్లాలో డిజిటల్ పంటల సర్వే వేగవంతం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 18**

జిల్లాలో డిజిటల్ పంటల సర్వేను వేగవంతంగా పూర్తి చేసి ప్రతి రైతు సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే ప్రక్రియను నిర్వహిస్తూ సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డిజిటల్ పంటల సర్వే రైతులకు అందే ప్రభుత్వ ప్రయోజనాలకు కీలకంగా మారనున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, ఎలిగేడు, జూలపల్లి మండలాల సర్వే పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు అందించిన నివేదికలను పరిశీలించి గ్రామాల వారీగా నమోదు స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా జాప్యం జరగకుండా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతు సాగు చేస్తున్న పంట వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఖచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. సర్వేలో పొరపాట్లు చోటు చేసుకోకుండా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రైతుల భూములు, పంటల వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. సన్న రకం ధాన్యం సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అందించే బోనస్ పొందేందుకు డిజిటల్ పంటల సర్వే వివరాలు అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు. సర్వే పూర్తికాకపోవడం వల్ల ఒక్క రైతు కూడా బోనస్ కోల్పోకూడదని స్పష్టం చేశారు. రైతులకు అర్హత కలిగిన అన్ని ప్రయోజనాలు అందేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామాల్లో రైతులతో సమన్వయం చేసుకుంటూ సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన వివరాలను సేకరించి నిర్దేశిత గడువులోపు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల్లో ఎంపిక చేసిన వాలంటీర్ల పనితీరును కూడా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. డిజిటల్ పంటల సర్వే జిల్లాలో వ్యవసాయ ప్రణాళికలకు, రైతు సంక్షేమ కార్యక్రమాలకు కీలక ఆధారంగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. మండలాల వారీగా పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ లక్ష్యాలను చేరుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర పండుగగా గురజాడ జయంతి

## ముఖ్యమంత్రికి మంత్రి కొండపల్లి కృతజ్ఞతలు ఏపీ ప్రభుత్వం జీవో ఎంఎస్‌నెం 193 జారీ

అమరావతి, సెప్టెంబర్ 18: తెలుగు సాహిత్యానికి, సామాజిక చైతన్యానికి విశిష్ట సేవలందించిన మహాకవి గురజాడ వెంకట అప్పారావు గారి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తించడం పట్ల రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గురజాడ జయంతి అయిన సెప్టెంబర్ 21ను ఇకపై ప్రతి యేటా రాష్ట్ర పండుగగా నిర్వహించేలా జీవో ఎంఎస్‌నెం 193ను అధికారికంగా జారీ చేయడం పట్ల తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. గురజాడ గారి జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకగా నిర్వహించాలని తాము చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం ప్రకటించినందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి గారికి మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సంబంధిత శాఖల అధికారులు మరియు విజయనగరం జిల్లా యంత్రాంగానికి మంత్రి అభినందనలు తెలిపారు. మహాకవి గురజాడ అప్పారావు గారి జన్మస్థలమైన విజయనగరం జిల్లాకు చెందినవాడిగా, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తనకు వ్యక్తిగతంగా ఎంతో సంతృప్తినిచ్చిందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. గురజాడ అప్పారావు గారు తెలుగు భాష, సాహిత్యం, సామాజిక సంస్కరణ రంగాల్లో చెరగని ముద్ర వేశారని.. అలాంటి గొప్ప మహానీయుడి జయంతిని అధికారికంగా నిర్వహించడం ద్వారా ఆయన సాహిత్య, సాంస్కృతిక వారసత్వానికి తగిన గౌరవం లభించిందని మంత్రి పేర్కొన్నారు. గురజాడ గారి ప్రసిద్ధ సందేశం "దేశమంటే మట్టి కాదోయ్ -- దేశమంటే మనుషులోయ్" అనేది ఆయన మానవతా దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని... సామాజిక సమస్యలు, మానవ విలువలపై ఆయన అందించిన ఆలోచనలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని మంత్రి కొనియాడారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గురజాడ నివసించిన ఇంటిని పరిరక్షించడంతోపాటు గురజాడ వారసులకు శాశ్వతంగా పెన్షన్ మంజూరు చేయించడం జరిగిందని, అలనాటి మహనీయులను తరతరాలు గుర్తుంచుకునే విధంగా చేయటం ముఖ్యమంత్రి చంద్రబాబు గారికే సాధ్యమవుతుందని మరొకసారి రూఢీ అయిందని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21న రాష్ట్ర స్థాయి వేడుకతో పాటు, జిల్లాల వారీగా కూడా గురజాడ గారి సేవలను స్మరించుకునేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని.. గురజాడ గారి రచనలు, ఆలోచనలు నేటి యువతకు చేరేలా సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు గురజాడ



గారిని స్మరించుకోవడం అంటే తెలుగు భాషపై ప్రేమను, సమాజం పట్ల బాధ్యతను, మానవతా విలువలను భవిష్యత్ తరాలకు అందించడమే అని మంత్రి స్పష్టం చేశారు.



# వాయు కాలుష్య నియంత్రణకు ప్రణాళికలు

**పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా పొల్యూషన్ నియంత్రణ చర్యలు చేపట్టాలి**

**ఇన్చార్జి జిల్లా కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ**

ఏలూరు, సెప్టెంబరు 18: ఏలూరు నగరంలో వాయుకాలుష్యాన్ని నియంత్రించేందుకు శాస్త్రీయ అధ్యయనాలు ఆధారంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధంచేసి, అమలు చెయ్యాలని ఇన్చార్జి జిల్లా కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ సంబంధిత శాఖలు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేటు జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబర్లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (చీజూూ) పై జిల్లాస్థాయి సమీక్షసమావేశాన్ని ఇన్చార్జి జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. నగరంలో గాలి నాణ్యతపై నిర్వహించిన శాస్త్రీయ అధ్యయనాలు వివరాలను పరిశీలించి, కాలుష్యానికి ప్రధాన కారణాలు, నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలుపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జిల్లా కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో కాలుష్య హాట్‌స్పాట్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, శాస్త్రీయ అధ్యయనాలు ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా ప్రాంతాల్లో కాలుష్యానికి దారి తీస్తున్న కారణాలను గుర్తించి, వాటి నియంత్రణకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. వాయు కాలుష్యంతో పాటు విజువల్ పొల్యూషన్ నియంత్రణకు అవసరమైన చర్యలను కూడా కార్యాచరణ ప్రణాళికలో పొందు పరచాలన్నారు. నోటీసులుపైూూ= సమర్పించాలని, కాలుష్య నియంత్రణకు సంబంధించి నోటీసులు జారీ చేసిన పరిశ్రమలు, సంస్థలు అనంతరం చేపట్టిన చర్యలుపై యాక్షన్ టేకెన్ రిపోర్టు (ూూ=) ను రాతపూర్వకంగా సమర్పించేలా చూడాలని ఆదేశించారు. నోటీసులు అనంతరం చేపట్టిన చర్యలు, వాటి ఫలితాలు, ఇంకా చేపట్టాల్సిన చర్యలు వివరాలను నమోదు చేసి తదుపరి సమీక్షకు అందజేయ్యాలని సూచించారు. ఓవర్‌లోడ్ వాహనాలుపై సీసీ కెమెరాలుతో నిఘా పెట్టాలని, ఇసుక, ఇతర సరుకు రవాణా వాహనాలు రాకపోకలు కారణంగా కొన్ని ప్రాంతాల్లో దుమ్ము, వాయు కాలుష్యం ఏర్పడుతున్న అంశంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించే వాహనాలుపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించాలని ఆదేశించారు. రవాణా, మైన్స్ తదితర శాఖలు సమన్వయంతో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ-ఆటోలు, జచీ+ వినియోగాన్ని ప్రోత్సహించాలని, నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్, పెట్రోల్ వాహనాలు వినియోగాన్ని తగ్గించి ఈ-ఆటోలు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. డీజిల్ ఆటోలను జచీ+ వాహనాలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. కాలుష్య కారకాలను గుర్తించి వాటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భానుప్రతాప్, ప్రాంతీయ కాలుష్య నియంత్రణా మండలి ఇఇ ఏ.రామచంద్రమూర్తి, జిల్లా రోడ్డు ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి.శేఖర్, సిపిసిబి కన్సల్టెంటు ఏ.కోమలి, రవాణా, పోలీసు, వ్యవసాయ, కాలుష్య నియంత్ర మండలి, పౌరసరఫరాలు, అటవీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**తొలిదశలోనే తగుజాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి రోగాలు అయినను మన దగ్గరకు చేరవులి.**

**ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన సందర్భంగా 5కె రెడ్ రన్ ను జెండాఊపి ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్న ఇంచార్జి జిల్లా కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ**



ఏలూరు, సెప్టెంబరు 18: స్థానిక సర్.సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాల వద్ద శుక్రవారం ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన సందర్భంగా 5కె రెడ్ రన్ ను జెండాఊపి ప్రారంభించి, ఇంచార్జి జిల్లా కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ 5కె రెడ్ రన్ వట్లూరులోని సర్.సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాల నుండి ప్రారంభమై ప్రభుత్వ ఐటిఐ, పోలీసు పెట్రోల్ బంకు, కొత్త బస్టాండు మీదుగా ఇండోరు స్టేడియంకు చేరుకుంది. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ పూర్తిఅవగాహన కలిగి ఉండాలని, తొలిదశలోనే తగుజాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి రోగాలు అయినను మన దగ్గరకు చేరవుఅని పేర్కొన్నారు. సమాజంలో విస్తృత అవగాహన అవసరమని, ఇటువంటి అవగాహన సదస్సులు, ర్యాలీలు యువత, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ఎన్జీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. యువత ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణా చర్యలుపై సరైన అవగాహన పెంపొందించు కోవాలని, కళాశాలలు స్థాయి నుంచే విద్యార్థులు ఇటువంటి చైతన్య కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని అన్నారు. సమాజంలో ఇతరులను కూడా చైతన్యవంతం చెయ్యాలని, ఎయిడ్స్ బాధితులు పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా వారికి మానసిక ధైర్యాన్ని అందించడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. హెచ్ఐవి/ఎయిడ్స్‌పై నియంత్రణకు ప్రజలు భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. హెచ్ఐవి వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షితమైన జీవన విధానం, హెచ్ఐవీ పరీక్షలు ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని సమాజంలో ఎయిడ్స్‌పై ఉన్న అపోహలను తొలగించేందుకు శక్తివంచన లేకుండా కృషిచెయ్యాలని ఇన్చార్జి జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లావైద్యఆరోగ్య శాఖ అధికారి డా.యు.శోభ, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబి అధికారి డా.యన్.లక్ష్మీనారాయణ, ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐవో) కూరపాటి యోహాన్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజరు డా.జె.సామ్ సన్, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి సయ్యద్ అబ్దుల్ అజీజ్, సియస్ వో ఏ.హరినాథ్ కుమార్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రభుత్వ వ్యాయామ కళాశాల, ఇతర కళాశాలలు విద్యార్థులు, ఎన్జీవో లు, పలు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు.



# మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయల ఎల్‌ఓసి అందజేత

విజయనగరం, సెప్టెంబర్ 18, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగికి 5 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసి రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తనలోని మంచితనాన్ని చాటి చెప్పినట్లు రోగి కుటుంబ సభ్యులు షేక్ అప్ప సాహెబ్ పేర్కొన్నారు. శుక్రవారం గజపతినగరం నియోజకవర్గంలో దత్తిరాజేరు మండలం దక్కిరాజేరు గ్రామానికి చెందిన షేక్ అప్ప సాహెబ్ కు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి కొండలరావు చేతుల మీదుగా 5 లక్షల రూపాయల ఎల్ఓసిని అందజేశారు. గుంటూరు ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అప్ప సాహెబ్ అత్యవసర చికిత్స నిమిత్తం అప్ప సాహెబ్ కుమారుడు శ్రీనివాస్ కు ఎల్ ఓ సి లెటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బండి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక



కామవరపుకోట, సెప్టెంబర్ 18, ఏపీ ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో కామవరపు కోట మండల పరిషత్ కార్యాలయంలో నేడు విద్యుత్తు వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక (సి జి ఆర్ ఎఫ్) ను నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 01.30 వరకు వరకు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో అందజేసి సత్వర పరిష్కారం పొందాలని పీర్ అహ్మద్ ఖాన్ కోరారు. ఈ కార్యక్రమానికి సి జి ఆర్ ఎఫ్ చైర్ పర్సన్ డాక్టర్ బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు ఎస్. రాజబాబు ఫైనాన్స్ సభ్యులు ఎస్. సుబ్బారావు స్వతంత్ర సభ్యులు ఎన్ .మురలీకృష్ణ తదితరులు హాజరవుతారని తెలిపారు.



## రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల సబ్-డివిజనల్ ట్రెజరీ కార్యాలయానికి చెందిన అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, సబ్-ట్రెజరీ ఆఫీసర్ మరియు ఒక ప్రైవేట్ వ్యక్తి ACBకి చిక్కారు.

**అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్**

17.09.2026న, రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సబ్-డివిజనల్ ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న సబ్-ట్రెజరీ ఆఫీసర్ శ్రీ మడిగ లక్ష్మయ్య (ూూ-1) మరియు అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ శ్రీమతి కావలి అనురాధ (ూూ-2), రూ. 2,50,000 లంచం డిమాండ్ చేసి, అందులో భాగంగా రూ. 1,00,000 మొత్తాన్ని స్వీకరిస్తుండగాూజదీ రంగారెడ్డి రేంజ్ యూనిట్ చేతికి చిక్కారు. ఫిర్యాదుదారునికి సంబంధించిన సస్పెన్షన్ కాలం నాటి జీతం బిల్లులు (రూ. 23,25,390) మరియు పదవీ విరమణ తర్వాత పెన్షన్ సర్దుబాటు బకాయిల (రూ. 4,29,000) ప్రక్రియను పూర్తి చేసి ముందుకు పంపినందుకు ప్రతిఫలంగా ఈ లంచం తీసుకున్నారు. ఇందులో ూూ-1 తన వాటాగా రూ. 50,000 నేరుగా ఫిర్యాదుదారుని నుండి స్వీకరించగా, ూూ-2 సూచన మేరకు ప్రైవేట్ వ్యక్తి అయినూ3 శ్రీ వడ్డే జంగయ్య చిన్న మిగిలిన రూ. 50,000 మొత్తాన్ని ఫిర్యాదుదారుని నుండి స్వీకరించారు.

AO-1 మరియు A-3ల వద్ద ఉన్న రూ. 1,00,000 లంచం సొమ్మును వారి సమక్షంలోనే స్వాధీనం చేసుకున్నారు. తద్వారా, AO-1 మరియు AO-2 అక్రమ ప్రయోజనం పొందేందుకు తమ విధులను అక్రమంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వహించారు.

అందువల్ల, AO-1, AO-2 మరియుూ-3లను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం నాంపల్లిలోని ూజు డూజదీ కేసుల గౌరవనీయ ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ముందు హాజరుపరుస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి. సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్-ఫ్రీ నంబర్)



# నూతన పింఛన్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా చర్యలు

**... జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

విజయవాడ: సెప్టెంబర్ 18,2026. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పింఛన్ పథకంలో భాగంగా పెంచిన పింఛన్ మొత్తాలను లబ్ధిదారులకు అందజేయడంతో పాటు, నూతనంగా అర్హత పొందిన వారికి పింఛన్లు మంజూరు చేసేందుకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. చందర్లపాడులో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తున్న సందర్భంలో మార్గమధ్యంలో సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, జిల్లాలో నూతన పింఛన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, ఆన్‌లైన్ అప్రూవల్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. నూతన పింఛన్ దరఖాస్తుల స్వీకరణకు సెప్టెంబర్ 18వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో, ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తుల పరిశీలనను పూర్తిచేసి, నిబంధనల మేరకు అర్హత కలిగిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్రూవ్ చేసే ప్రక్రియను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యానికి అవకాశం ఇవ్వకుండా క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నూతన పింఛన్ దరఖాస్తుల పరిష్కారం లేదా ఆన్‌లైన్ అప్రూవల్ కోసం లబ్ధిదారుల నుంచి ఎటువంటి రుసుములు, డబ్బులు డిమాండ్ చేయరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. లబ్ధిదారుల నుంచి డబ్బులు ఆశించడం, దరఖాస్తుల పరిష్కారంలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయడం, అధికారిక ప్రక్రియను వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం లేదా "పింఛన్ నేనే చేయాలి.. నేను చేయకపోతే అవ్వదు" అనే విధంగా వ్యవహరించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఇటువంటి చర్యలకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే సంబంధిత సిబ్బందిపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి, అర్హత ఉన్న లబ్ధిదారులకు పింఛన్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్హత కలిగిన ఏ ఒక్క లబ్ధిదారుడు కూడా అనవసర కారణాలతో పింఛన్ ప్రయోజనం కోల్పోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అదే సమయంలో, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హత లేని దరఖాస్తులను నిబంధనల ప్రకారం మాత్రమే పరిష్కరించాలని, మొత్తం ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



# కెమెరా వెనుక నిలిచి.. చరిత్రను ముందుకు చూపి..

**కనిపించే దృశ్యానికి కళారూపం.. ఫొటోగ్రాఫర్ ప్రతిభకు ప్రతిరూపం**

**సమాజంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఒక క్షణాన్ని కెమెరాలో బంధించి, దాన్ని శాశ్వత జ్ఞాపకంగా నిలిపే శక్తి ఫొటోగ్రాఫర్లకు ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఒక క్షణాన్ని శాశ్వతంగా బంధించి ఆ క్షణంలోని భావోద్వేగాన్ని, సంఘటనను, చరిత్రను భావితరాలకు అందించే అద్భుతమైన కళ ఫొటోగ్రఫీ అని పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకం, యువత, పీ4, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, ఉత్తమ న్యూస్ పిక్చర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించగా మొత్తం 221 ఛాయాచిత్రాల ఎంట్రీలుగా రాగా. వాటిలో 27 ఉత్తమ ఛాయాచిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. వీరికి ఆగస్టు 19న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ అతిథులతో కలిసి నగదు బహుమతులు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. వ్యక్తిగత కారణాల వలన కార్యక్రమానికి హాజరై బహుమతులు అందుకోలేక పోయిన విజేతలకు పోటీల్లో పాల్గొన్నవారికి శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రకృతి వైపరీత్యాలు, సామాజిక పరిణామాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలను తమ కెమెరా కళ్లతో ప్రపంచానికి పరిచయం చేస్తున్న ఫొటో జర్నలిస్టుల సేవలు అభినందనీయమని తెలిపారు. వార్తా కథనానికి దృశ్యరూపాన్ని అందించడం ద్వారా ప్రజలకు విషయాన్ని మరింత స్పష్టంగా అర్థమయ్యేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని లక్ష్మీశ చెప్పారు. ఇలాంటి గొప్ప కళను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతిఒక్కరిపైనా ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డీపీఆర్‌వో టి నాగేశ్వరరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ఫొటోగ్రఫీ పోటీల సమన్వయకర్త వీవీ ప్రసాద్, జ్యూరీ సభ్యులు సీనియర్ ఫొటో జర్నలిస్ట్ సీహెచ్ విజయ భాస్కర్, ఫొటో జర్నలిస్టులు కె వి.ఎస్ గిరి, జీవీ నారాయణ, టీవీ రమణ, ఎస్.నాగభూషణం, సీహెచ్. వెంకట్రామయ్య, ఎ. శ్రీనివాసమూర్తి , శ్రీనివాసరావు, శ్రీహరి తదితరులను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సత్కరించి ప్రశంసా పత్రాల ను అందజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

**'ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో నమోదైన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి**

**ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలి**

**క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలి**

**...జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**



చందర్లపాడు: సెప్టెంబర్ 18, 2026. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. ప్రజా సమస్యలను కేవలం అర్జీల పరిష్కారంగా కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. 'ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు తునికిపాటి ఫంక్షన్ హాల్ శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రతి నెలా ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి నాలుగు సార్లు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నందిగామ నియోజకవర్గం చందర్లపాడులో 'ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీపై పకడ్బందీగా, పూర్తి స్థాయి విచారణ జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రధానంగా రెవెన్యూ భూ సంబంధిత సమస్యలు, పంచాయతీరాజ్‌కు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించినట్లు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీలో పేర్కొన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న అనంతరం నిబంధనల మేరకు ప్రజలకు అనుకూలంగా సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి అర్జీకి పరిష్కారం చూపడమే కాకుండా, భవిష్యత్తులో అదే సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించడంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, రెవెన్యూ, భూ సమస్యలు, పంచాయతీరాజ్ తదితర అంశాలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి సత్వర పరిష్కారం అందించడమే 'ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో గడ్డిపాటి అనిల్ కుమార్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, తహసీల్దార్ వాసిరెడ్డి రామకోటేశ్వరరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, సబ్-ట్రెజరీ ఆఫీసర్ ఏసీబీకి చిక్కారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

17.09.2026న, రంగారెడ్డి జిల్లా చేవెళ్లలోని డివిజనల్ సబ్-ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న సబ్-ట్రెజరీ ఆఫీసర్ శ్రీ మడిగ లక్ష్మయ్య (ఆూా-1) మరియు అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ శ్రీమతి కావలి అనురాధ (ఆూా-2), రూ. 2,50,000 లంచం డిమాండ్ చేసి, అందులో భాగంగా రూ. 1,00,000 మొత్తాన్ని స్వీకరిస్తుండగా ఏసీబీ (రంగారెడ్డి రేంజ్ యూనిట్) అధికారులకు రెడ్-హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఫిర్యాదుదారుని సస్పెన్షన్ కాలం నాటి జీతం బకాయిలు (రూ. 23,25,390) మరియు పదవీ విరమణ తర్వాత పెన్షన్ సర్దుబాటు బకాయిల (రూ. 4,29,000) బిల్లులను ప్రాసెస్ చేసి ముందుకు పంపినందుకు ప్రతిఫలంగా ఈ లంచం అడిగారు. ఆూా-1 తన వాటాగా ఫిర్యాదుదారు నుండి రూ. 50,000 తీసుకున్నారు; కాగా, ఆూా-2 సూచన మేరకు, ప్రైవేట్ వ్యక్తి అయిన ఆూ3 శ్రీ వద్దే జంగయ్య చిన్న, మిగిలిన రూ. 50,000 లంచం మొత్తాన్ని ఫిర్యాదుదారు నుండి స్వీకరించారు.

వారి వద్ద నుండి ఆ లంచం సొమ్ము రూ. 1,00,000 స్వాధీనం చేసుకోవడం జరిగింది. తద్వారా, ఆూా-1 మరియు ఆూా-2 అక్రమ ప్రయోజనం పొందేందుకు తమ విధులను అక్రమంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వహించారు.

అందువల్ల, ఆూా-1, ఆూా-2 మరియు ఆూ3లను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం నాంపల్లిలోని హ్రాజు ఢాూజదీ కేసుల గౌరవనీయ ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ముందు హాజరుపరుస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి. సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్-ఫ్రీ నంబర్):

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ACB టోల్-ఫ్రీ నంబర్ '1064'ను సంప్రదించాలని కోరడమైనది. తెలంగాణ ACదీని సంప్రదించడానికి వీలుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ాూజదీకి సంబంధించిన QR కోడ్ కూడా ప్రదర్శించబడింది.






# స్మార్ట్ ఏఐ కియోస్క్ 'సేతు' ప్రారంభం

**జవాబుదారీతనాన్ని పెంచడానికి డిజిటల్ ట్రాకింగ్: హైదరాబాద్ నగర సీపీ, శ్రీ వి. సి. సజ్జనార్, ఐపీఎస్.**

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

ఒక సామాన్య పౌరుడు తన సమస్యను తెలియజేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు, ఎలాంటి సంకోచం లేదా ఆందోళనకు గురికాకుండా చూసేందుకు, హైదరాబాద్ నగర పోలీస్ శాఖ ఒక వినూత్న సాంకేతిక సేవను ప్రారంభించింది. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్, శ్రీ వి. సి. సజ్జనార్, ఐపీఎస్, శుక్రవారం మెహదీపట్నం పోలీస్ స్టేషన్‌లో అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత స్మార్ట్ కియోస్క్ 'సేతు'ను పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రాథమిక లక్ష్యం, ఫిర్యాదుదారుల సమస్యలను స్టేషన్ రిసెప్షన్ వద్దనే తక్షణమే గుర్తించి, వారికి వేగవంతమైన పరిష్కారం వైపు మార్గనిర్దేశం చేయడం.

లిఫిర్యాదుదారునికి ఒక సాంకేతిక రక్షణ కవచం --- 'సేతు' యొక్క ముఖ్య లక్షణాలు:లి

తమ మాతృభాషలో ఫిర్యాదులు దాఖలు చేయడం: పోలీస్ స్టేషన్‌కు వచ్చే పౌరులు ఎలాంటి భాషా అవరోధం లేకుండా, తమకు అత్యంత సౌకర్యవంతమైన భాషలో తమ సమస్యలను తెలియజేయవచ్చు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి, ఈ కియోస్క్ ఫిర్యాదుదారుని వాంగ్మూలాన్ని డిజిటల్‌గా నమోదు చేస్తుంది.

తక్షణ ప్రాధాన్యత -- స్పష్టమైన మార్గదర్శనం: రిసెప్షన్ వద్ద ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరాన్ని తొలగిస్తూ, ఈ కియోస్క్ ఫిర్యాదు అందిన వెంటనే డిజిటల్ రసీదును అందిస్తుంది మరియు ప్రక్రియలోని తదుపరి దశలను స్పష్టంగా వివరిస్తుంది. ఈ వ్యవస్థ ఏ ఒక్కరి మాట వినలేదనే భావన కలగకుండా భరోసాను అందిస్తుంది.

# రాకేష్ మాస్టర్‌ను తలచుకున్న ఉదయభాను



దివంగత నృత్య దర్శకుడు రాకేష్ మాస్టర్‌ను తలచుకుని ప్రముఖ యాంకర్ ఉదయభాను భావోద్వేగానికి గురయ్యారు. ఆయనతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. రాకేష్ మాస్టర్ మరణవార్తను మొదట నమ్మలేదని, నిజమని తెలిసిన తర్వాత తీవ్రంగా బాధపడ్డానని తెలిపారు. తన కెరీర్ ప్రారంభంలో 'హోరాహోరీ' నృత్య కార్యక్రమం ద్వారా రాకేష్ మాస్టర్‌తో పరిచయం ఏర్పడిందని ఉదయభాను చెప్పారు. తనకు నృత్యంపై పెద్దగా అవగాహన లేని సమయంలోనూ 'నువ్వు ఈ స్టెప్ చేయగలవు' అంటూ ఆయన ఎంతో ధైర్యం ఇచ్చేవారని గుర్తుచేసుకున్నారు. రాకేష్ మాస్టర్ కేవలం నృత్య దర్శకుడు మాత్రమే కాదని, గొప్ప గురువని ఉదయభాను పేర్కొన్నారు. ప్రభుదేవా, శేఖర్ మాస్టర్, జానీ మాస్టర్ వంటి పలువురు ప్రముఖ నృత్య దర్శకులను తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. తాను అనుకున్న విధంగా కళాకారులతో నృత్యం చేయించగల ప్రత్యేక ప్రతిభ ఆయన సొంతమని అన్నారు. అయితే జీవితంలో ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలు, చుట్టూ ఉన్న పరిస్థితుల ప్రభావంతో చివరి రోజుల్లో పరిశ్రమకు, తనవారికి దూరం కావడం బాధాకరమని ఉదయభాను అన్నారు. ఇటీవల ఆయన ఆధ్వర్యంలో ఓ పాటలో నటించినప్పుడు పూర్తి ఉత్సాహంతో కనిపించారని గుర్తుచేసుకున్నారు. తెరపై తాను అనుకున్న ఫలితం వచ్చే వరకు నిద్రపోని పరిపూర్ణ గురువు రాకేష్ మాస్టర్ అని కొనియాడారు. రాకేష్ మాస్టర్ మరణం తర్వాత ఆయన శిష్యులు శేఖర్ మాస్టర్, జానీ మాస్టర్ కన్నీరు పెట్టుకున్న దృశ్యాలు తనను ఎంతో బాధించాయని ఉదయభాను చెప్పారు.




# విడుదలకు సిద్ధమైన 'కళ్యాణం కమనీయం జీవితం'

వివిఫై మీడియా ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన తాజా చిత్రం 'కళ్యాణం కమనీయం జీవితం' విడుదలకు సిద్ధమైంది. ఖాన్ దురాని, సాహితి ఆవంచ హీరోహీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి రవి లోకిరెడ్డి దర్శకత్వం వహించారు. పైలా ప్రసాద్ రావు, కిషోర్ గుండాల సంయుక్తంగా నిర్మించారు. వైవిధ్యమైన కథాంశంతో రూపొందిన ఈ సినిమా ఈ నెల 25న ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని థియేటర్లలో విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు రాజవంశీ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రబృందం హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించి సినిమా విశేషాలను వెల్లడించింది. నిర్మాత పైలా ప్రసాద్ రావు మాట్లాడుతూ.. ఇటీవల కొంతమంది శ్రేయోభిలాషులు, మీడియా మిత్రులకు సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించామని తెలిపారు. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ అద్భుతంగా ఉందని ప్రశంసించారని చెప్పారు. ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా చిత్ర పోస్టర్ విడుదల కావడం, దర్శకుడు వి.వి. వినాయక్ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.

# 'ఇరుముడి' ఓటీటీలో




మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తండ్రీకూతుళ్ల మధ్య ఉండే అనుబంధం, ప్రేమ, భావోద్వేగాలతో పాటు భక్తి నేపథ్యంలో రూపొందింది. థియేటర్లలో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునేందుకు అందుబాటులోకి వచ్చింది. సెప్టెంబరు 18 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా 'ఇరుముడి' చిత్రం ప్రసారం అవుతోంది. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. దీంతో వివిధ భాషల ప్రేక్షకులు కూడా ఈ చిత్రాన్ని వీక్షించే అవకాశం లభించింది. కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి వద్ద హాయిగా వీక్షించదగిన భావోద్వేగభరితమైన కుటుంబ కథా చిత్రంగా 'ఇరుముడి' తెరకెక్కింది. థియేటర్లలో ఈ సినిమాను చూడలేకపోయిన ప్రేక్షకులు, రవితేజ అభిమానులు ఇక నెట్‌ఫ్లిక్స్ ద్వారా వీక్షించవచ్చు.



# వెయ్యి కోట్ల క్లబ్‌లో మమితా బైజు

వరుస విజయాలతో మలయాళ భామ మమితా బైజు తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. గత ఆరు నెల్లో ఆమె నటించిన సినిమాలు భారీ వసూళ్లు సాధించడంతో మొత్తం వెయ్యి కోట్ల మార్క్‌ను దాటినట్లు సమాచారం. దీంతో ప్రస్తుతం మమితా బైజు పేరు దక్షిణాది సినీ వర్గాల్లో మార్మోగుతోంది. ధనుష్‌తో కలిసి నటించిన 'కర' సినిమా పెద్దగా విజయాన్ని అందుకోకపోయినా రూ.50 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఆ తర్వాత ప్రదీప్ రంగనాథ్‌తో నటించిన 'డ్యూడ్' చిత్రం రూ.100 కోట్ల వసూళ్లు సాధించింది. విజయ్ నటించిన 'జననాయగన్' రూ.300 కోట్లు, ఇటీవల విడుదలైన మలయాళ చిత్రం 'బెత్లహోమ్ కుటుంబ యూనిట్' రూ.300 కోట్లు, సూర్య నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' రూ.260 కోట్ల వసూళ్లు సాధించినట్లు సమాచారం. ఇలా వరుస చిత్రాల విజయాలతో మమితా బైజు మార్కెట్ ఒక్కసారిగా పెరిగింది. ముఖ్యంగా ఆమె నటించిన మూడు చిత్రాలు వరుసగా రూ.200 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషంగా మారింది. తక్కువ సమయంలోనే భారీ విజయాలు అందుకుంటూ మమితా బైజు తన కెరీర్‌లో దూసుకెళ్తున్నారు.



# సినిమాలకు దూరం కాలేదు

కొంతకాలంగా కొత్త సినిమాల్లో కనిపించకపోవడంతో తాను నటనకు గుడ్‌బై చెప్పబోతున్నానంటూ వస్తున్న వార్తలపై టాలీవుడ్ నటి అను ఇమ్మాన్యుయేల్ స్పందించింది. తాను సినిమాలకు దూరం కాలేదని, నటనను వదిలే ఆలోచన తనకు లేదని స్పష్టం చేసింది. తన గురించి జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని అను ఇమ్మాన్యుయేల్ తెలిపింది. తాను ఎప్పుడూ సినిమాలను వదిలేస్తున్నట్లు చెప్పలేదని, భవిష్యత్తులోనూ అలాంటి ఆలోచన లేదని పేర్కొంది. రొటీన్ పాత్రలకు పరిమితం కాకుండా తనలోని నటనా ప్రతిభను పూర్తిగా చూపించే మంచి కథలు, విభిన్నమైన పాత్రల కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పింది. తనకు నచ్చిన కథ, పాత్ర ఉన్న సరైన చిత్రం దొరికిన వెంటనే కొత్త సినిమాల వివరాలను స్వయంగా ప్రకటిస్తానని అను వెల్లడించింది. దీంతో ఇన్నాళ్లుగా సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారానికి తెరపడింది. అను మళ్లీ సినిమాల్లో నటించేందుకు సిద్ధమవుతుండటంతో ఆమె అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మలయాళ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చిన అను ఇమ్మాన్యుయేల్.. నాని కథానాయకుడిగా నటించిన 'మజ్ను' చిత్రంతో 2016లో తెలుగు తెరకు పరిచయమైంది. తొలి చిత్రంతోనే తన అందం, చలాకీతనం, సహజమైన నటనతో ఆకట్టుకుంది.




# 'ది ప్యారడైజ్'కు మరో పేరు

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ చిత్రానికి 'సమ్మక్క' అనే మరో పేరును కూడా పరిశీలించినట్లు నాని వెల్లడించారు. ఈ సినిమాలో నానికి తల్లిగా బాలీవుడ్, మరాఠీ నటి సోనాలి కులకర్ణి నటిస్తున్నారు. ఆమె పాత్ర కథలో ఎంతో కీలకంగా ఉంటుందని నాని తెలిపారు. ఒకవేళ సినిమాకు ప్రత్యామ్నాయ పేరు పెట్టాల్సి వస్తే 'సమ్మక్క' అని పెట్టవచ్చని, ఇది సోనాలి కులకర్ణి పాత్ర చుట్టూ కూడా తిరిగే కథ అని ఆయన పేర్కొన్నారు. 'ది ప్యారడైజ్' కేవలం యాక్షన్, హింసకు పరిమితమైన సినిమా కాదని నాని స్పష్టం చేశారు. తల్లి, కొడుకుల మధ్య ఉండే భావోద్వేగ బంధానికి కథలో ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. జాదల్ పాత్రకు, అతడి తల్లితో ఉన్న అనుబంధానికి కథలో కీలక స్థానం ఉంటుందని వెల్లడించారు.శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కాయదు లోహర్ కథానాయికగా నటిస్తుండగా, రాఘవ్ జుయల్, మోహన్ బాబు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా సెప్టెంబరు 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948,** Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467